**284 వ అధ్యాయం**

# ٢٨٤ - بَابُ تَحْرِيمِ مَطْلِ الْغَنِيِّ بِحَقٍّ طَلَبَهُ صَاحِبُهُ

# హక్కుదారుడు స్థితిమంతుణ్ణి తన హక్కు ఇవ్వమని అడిగినప్పుడు అతను హక్కుదారునికి హక్కు ఇవ్వకుండా వాయిదాలు వేయటం ధర్మసమ్మతం కాదు

قَالَ اللهُ تَعَالى: ﴿إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَن تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَىٰ أَهْلِهَا﴾ [النساء: ٥٨].
وقَالَ تَعَالى: ﴿فَإِنْ أَمِنَ بَعْضُكُم بَعْضًا فَلْيُؤَدِّ الَّذِي اؤْتُمِنَ أَمَانَتَهُ﴾ [البقرة: ٢٨٣].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:
"ముస్లిములారా! అమానతులను యోగ్యులైన వారికి అప్పగించండి అని అల్లాహ్ మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు." *(నిసా: 58)*

"మీలో ఎవరైనా మరొకర్ని నమ్మి అతనితో ఒక వ్యవహారం చేసినట్లయితే, ఆ వ్యక్తి తన వద్ద ఉన్న అమానతును తిరిగి ఇవ్వాలి." *(బఖర: 283)*

## ముఖ్యాంశాలు

అమానతులంటే హక్కులు. అవి దేవుని హక్కులయినా కావచ్చు, దాసుల హక్కులయినా కావచ్చు. మొత్తానికి దీని భావం ఏమిటంటే, మీరు హక్కులన్నిటినీ- దేవుని హక్కుల్ని, దాసుల హక్కుల్ని- నెరవేర్చండి. ఎవరి హక్కునూ కాజేయకండి. ఒకరి హక్కుని కాజేయటం నీతినిజాయితీలకు విరుద్ధం. అలాగే ఎవరైనా తమ దగ్గర ఏమీ తాకట్టు పెట్టుకోకుండా ఎవరినీ సాక్షిగా ఉంచకుండా ఎదుటి వ్యక్తి మీద నమ్మకం కొద్దీ అతనితో బాకీ వ్యవహారం చేస్తే ఆ వ్యక్తి ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ అతని అమానతును చెల్లించాలని రెండో సూక్తికి భావం. హక్కుదారునికి అతని హక్కు చెల్లించకుండా అనవసరంగా వాయిదాలు వేస్తూ పోవటం నిజాయితీకి విరుద్ధం కనుక అలా చేయటం నిషిద్ధం అనే విషయాన్ని ఇమామ్ నవవీ (రహ్మలై) ఈ సూక్తుల ఆధారంగానే ప్రతిపాదించారు.

١٦١٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَطْلُ الْغَنِيِّ

1613. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్తోమత

ظُلْمٌ، وَإِذَا أُتبِعَ أَحَدُكُم عَلَى مَلِيءٍ فَلْيَتْبَعْ» متفقٌ عليه. مَعْنَى «أُتبِعَ» أُحِيلَ.

కలవాడు (అప్పు తీర్చటంలో) ఆలస్యం చేయటం అన్యాయం. మీలో ఎవరినైనా స్తోమత కలిగిన వ్యక్తికి అప్పజెపితే అతను ఆ వ్యక్తి వెంట పడి (తన రుణాన్ని వసూలు చేసుకోవాలి). (బుఖారీ - ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని హవాలా ప్రకరణం మొదలు - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) ఆలస్యం చేయటమంటే అప్పు తీర్చే స్తోమత ఉండికూడా రుణదాతకు అతని బాకీ తీర్చకుండా అనవసరంగా వాయిదాలు వేస్తూపోవటం. ఇలా చేయటం మహాపాపం.

2) గొడవను సద్దుమణచటం కోసం లేక మరేకారణం చేతనయినా రుణదాతను మరే ధనవంతునికయినా అప్పగించి అతన్నుండి తన బాకీ వసూలు చేసుకోమని చెబితే రుణదాత ఆ ప్రతిపాదనను ఒప్పుకోవాలి. మొత్తానికి ఈ హదీసులో వ్యవహారాలు ఉత్తమంగా ఉండాలని ప్రబోధించటం జరిగింది.